CHURCH OF SOUTH INDIA SYNOD SECRETARIAT

# 5 White Road, Royapettah, Chennai – 600 014, India.

*Circular TKO Circ-001/2017.*

## ఉపవాస దినాల ఉద్యమ పిలుపు : విషతుల్య వాయువును నియంత్రించు ప్రయత్నము.

'CIRCULAR' BY THE MODERATOR MOST.REV.THOMAS K.OOMEN
ఈ తాకీదు చదువు వార్కి, కృప మరియు సమాధానము

**1.మనము చేయరాని తప్పిదము (పాపము) చేసితిమి.**

1.1 మనము సృష్టికర్త అయిన దేవునిచే సృజింపబడియున్నాము కావున ఆయన సృజించిన సమస్త సృష్టి, మరియు అందలి వృక్ష జాలాన్ని మరియు జంతుజాలాన్ని గౌరవించి కాపాడుటకు బాధ్యులమై యున్నాము. ఆది.1:28 ప్రకారం భూమిని లోబర్చుకొని,అందలి ప్రతి జీవిని యేలుడని చెప్పుట,సృష్టిని దోచుకొనుడని కాదు. యెహెజ్కేలు 34:4లో దేవుడు, తన సృష్టిని సంరక్షించని వారిని అనగా, ప్రజలను బాదించి,కఠినముగా పాలించి, బలహీనులను బలపరచక,రోగులను స్వస్థపరచక,భందింప బడినవారిని విమోచింపక,గాయపడినవారికి సహాయపడక, త్రోవతప్పి నశించినవారని తిరిగి కనుకొనని రాజులను దేవుడు నిందించినాడు(గద్దించినాడు). కావున లోబర్చుకొనుట అనగా ఆదిపత్యము కాదు గాని, సృష్టిని పోషించి సంరక్షించవల్సిన వారమై యున్నాము. సృష్టిని సంరక్షించక పోవుట అనునది సృష్టికర్తయైన దేవుని పట్ల అలక్ష్యము, అవిధేయతగా పరిగణింపబడును. కావున అది దేవుని దృష్టిలో పాపము.

1.2. సమస్త సృష్టి భవిష్యత్తు జీవనము కొరకు దేవుడు భద్రపర్చిన ప్రకృతి వనరులు మనందరివి.ఆది.9:9-10 ప్రకారము,మహా జలప్రళయము తర్వాత దేవుని నిభందన, కేవలం మానవులకే కాదు గాని, భూమిమీద జీవించు, సమస్త జీవరాశికి, పశుపక్ష్యాదులకు చెందినది.కీర్తన 145:9 ప్రకారము దేవుని సంరక్షణ ఆయనచే సృజించబడిన సమస్త జీవకోటికి, మరియు జీవరాశికి చెందినది." యెహోవా అందరికి ఉపకారి ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నది." దేవుని సృష్టిపై దేవునికున్న సర్వాధికారాన్ని ఒప్పుకొనక ధిక్కరించుచున్నాము. కావున దేవుని దృష్టిలో పాపమే.

1.3. పరిIIమత్తయి 6:26 లో సెలవిచ్చిన ప్రకారముగా, దేవుడు తన సృష్టిని(పక్షిజాలము) అహారమిచ్చి పోషించడమే కాదు గాని అట్లు పోషించి సంరక్షించే కార్యక్రమములో మనకు కలిగిన వనరులను పంచుతూ పాల్గొనాలని కోరుచున్నాడు. వేదగ్రంథమందు(దర్మశాస్త్రము) తన ప్రజలైన ఇశ్రాయేలునకు విదించిన నియమము. వారి భూఫలములో(పంటను) పేదవారితోను,అన్యులతోను మరియు ఆటవిక పశువులతోను,జంతువులతోను పంచుకొమ్మని సెలవిచ్చినాడు. కాని మన భూవనరులను పశు,పక్ష్యాదులతో పంచకోకుండా,మన స్వార్ధ ప్రయోజనాలకొరకు అవసరముకంటె ఎక్కువ సమకూర్చుకొనుటలో వాటిని కొల్లగొట్టి దేవుని ఆజ్ఞను మీరుచున్నాము.కావున ఇది పాపము.

**2.మనము పశ్చాత్తాపము పొందవల్సి ఉన్నది.**

2.1. ఈ ఉపవాస దీక్ష (లెంటు) కాలము మోషె దేవునితో సీనాయి పర్వతముపై గడిపిన 40 రోజులతోను, ఇశ్రాయేలియులు వాగ్దాన దేశములో ప్రవేశించుటకు ఎడారిలో ప్రయాణించిన 40 సంవత్సరములతో మరియు యేసుప్రభువు చేసిన 40 రోజుల ఉపవాస శోదనములను జ్ఞప్తికి తెచ్చు సాదృష్యముగా నున్నది. మన దక్షిణ ఇండియా క్రైస్తవ సంఘము ప్రపంచ సార్వత్రిక సంఘముతో కలిసి మార్చి 1,2017 (భష్మబుదవారము) నుండి ఎప్రెల్ 15,2017 పరిశుద్ధ శనివారము వరకు 40 రోజుల ఉపవాస ధీక్ష పాటించుచున్నది. ఈ ధీక్ష కాలములో దేవుని ప్రణాళికలో మన జీవితాల లక్ష్యమును పరీక్షించుకొనుటకును, పశ్చాత్తాపపడుటకును దేవుని చిత్తము నెరవేర్చుటకు మన జీవితాలను మరొకసారి దేవునికి సమర్పించుకొనుటకు ఉండే కాలమే ఈ ఉపవాస ధీక్ష.

ఈ లెంటు కాలములో మన దురలవాట్లనుండి దూరముగా ఉంటూ, మనలను మనము పరీక్షించుకొంటూ, యేసు పునరుత్థాన పండుగ ఉత్సవమునకు (యీస్టరు)తయారు పడుచు పాపము,మరణముపై యేసు యొక్క విజయమును స్మరించుటలో నిమగ్నమై ఉంటాము.

2.2. అయినను దేవుడు యెషయా గ్రంధము 58:5-7 లో ఈ విధముగా అడుగుచున్నాడు " దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు, కాడిమాను మోకులు తీయుటయు, బాధింపబడిన వారిని విడిపించుటయు ప్రతి కాడిని విరగగొట్టుటయు నేనేర్పరుచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు, నీ రక్త సంబంధికి ముఖము తిప్పకుండుటయు, దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు, వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము?"ఇట్లు దేవుడు ఉపవాసాన్ని పిలుపునిస్తూ ప్రకృతి పరిశరాలకును మరియు మానవులకు మధ్య తలపెట్టి స్థాపించిన న్యాయ ప్రక్రియలో పాలుపంచుకొను బాధ్యతాయుతమైన,క్రియాశీలకమైన ఉపవాస దీక్షకు మనలను పిలుచుచున్నాడు.

2.3. (Eco Justice) ప్రకృతి పరిశరాలను పరిరక్షించాలను న్యాయమునకు, (Socio Justice) సాంఘిక, ఆర్థిక న్యాయమునకును దగ్గరి సంబంధము ఉన్నది.భూమిపై ఆరోగ్యకరమైన సమాజము నిలబడుటకు జీవ పరిశరాల సమస్యలను ,సాంఘీక,ఆర్థిక న్యాయము,(ఉత్పత్తి, పంపిని మరియు వినియోగము) సమపాళ్ళలో జరుగుటపై దృష్టి పెట్టవలెను. పరిశరాలను(ప్రకృతి వనరులు),స్వార్థము కొరకు విచ్చలవిడిదా కొల్లగొట్టగుండా పరీక్షించి వాటిని సమపాళ్ళలో తిరిగి సమకూర్చవలెననెడి తలంపు ఒక ఆత్మీయ తలంపు.ఈ తలంపు మానవ కేంద్ర పిలుపు అనబడుటకంటె, సృష్టి(ప్రకృతి) కేంద్రిక పిలుపుకును నాంది పలుకుతుంది.లేక ఉద్యమానికి పిలుపు నిస్తుంది. ప్రభుత్వము 2017-'18 సం॥లో ప్రవేవపెట్టిన బడ్జెట్ ద్వారా సృష్టి సమతుల్యత పట్ల ప్రభుత్వ వైకరి,సుస్పష్టమగుచున్నది. పరిశరాల సంరక్షణ మంత్రిత్వ శాఖకు,19% అధనపు నిదులను కెటాయించింది. గాని పునరుత్పాదక వనరుల అబివృద్ధికి చేయూత నివ్వటానికి, మరియు పరిశ్రమల వర్గాలనుండి, వన్యసంరక్షణకు మరిన్ని నిదులు అవసరమై యున్నవి.పరోక్షపన్నులద్వారా లబించు నిదులు,పునరుత్పాదక శక్తి వనరుల అభివృద్ధికి అంత ప్రోత్సాహకరముగా లేవు. కాలుష్యనియంత్రణ మంత్రిత్వ శాఖ ఈ విషతుల్య వాయువును నియంత్రించుటలో,చిత్తశుద్ధి లోపించింది. 'ఆర్థిక వృద్ది' 'పరివరాల సంరక్షణ' రెండు పరస్పర ఆధారమైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలి. మానవ నివాసయోగ్యముగాని పరిశరాలు ఆర్థిక వృద్ధికి ప్రతిబంధకాలు.మరియు సమాజ భద్రతకు పెనుసవాలు వంటిది.

**3. మనము విషతుల్య వాయువును నియంత్రించవల్సి ఉన్నది.**

3.1. మన భారత దేశములో పర్యావరణ విధానము,సామాజిక అభివృద్ది వలన గృహములనుండి,పరిశ్రమలనుండి వెలువడే విషతుల్యవాయువు వలన వాతావరణము వేడెక్కుట, సముద్రముల మట్టము పెరుగుట, వ్యవశాయము పైన, మత్స్యపరిశ్రమలపైన,సామాజిక అభివృద్ధిపైన వృక్ష,జంతు జాతులపైన ఇవన్ని పర్యావరణ వ్యవస్థపైన మరియు సముద్రతీర ప్రాంతముపైన ప్రాణాంతకమైన ప్రభావాన్ని కలుగజేస్తున్నవి.వన్యసంపద మరియు వన్య ప్రాణులు మన జీవ సమతుల్యతకు మూలము. శాస్త్రీయ హెచ్చరికల ప్రకారము 2070 సం॥ములో ప్రతి మానవునికి రోజుకు రెండు గ్లాసులు మాత్రమే త్రాగునీరు లబించును. మరియు 2035 సం॥నకు గంగ, సింధు మరియు బ్రహ్మపుత్ర నదులు అంతరించి పోవునని తెలుపబడుచున్నది.2016 సం॥లో 3కోట్ల,30 లక్షల ప్రజలు అనగా మన జనాబాలో ¼ బాగం కరువుకు గురైనారు. విచ్చలవిడిగా వృక్షములను నరుకుటవలన, తిరిగి కోలుకోలేని స్తితిలో ప్రకృతి నీరు లేక మూలుగుచున్నది. పేద ప్రజల వలసలు మరియు అడవిజంతువుల వలసలు మామూలై, వాతావరణ నిరాశ్రయ జీవుల సంఖ్య పెరుగుతున్నది. పర్యావరణ న్యాయాన్ని జరిగించుట, పర్యావరణ న్యాయాన్ని నిలబెట్టాలని ప్రతిజ్ఞ చేయాలి. స్వహస్తాలతో చేసికున్న తప్పిదానికి(పర్యావరణ అసమతుల్యత)కు ప్రాయచిత్తముగా,40 రోజులు విషతుల్య వాయు నియంత్రనకు సహకరిస్తూ ఈ నేరమును చేయకుండా వాతావరణ సంరక్షనను పరిరక్షిస్తానని, ప్రతిజ్ఞ చేయవలసియున్నది.

3.2 మన పరిశరాలపైన విషతుల్య వాయువు మన దైనందిన సహచర్యలు, పరిశరాలపై చూపే ప్రభావానికి గురి చేస్తుందో ఆలోచింప జేస్తుంది. ఈ విషతుల్య వాయువు నిరోదన మనలను దీని వాడకమును తగ్గించి, ఈ విషతుల్య వాయువును తట్టుకొని మనుగడ సాదించే ప్రకృతిని నిలబెట్టగలుగుతుంది. ఈ విషతుల్యవాయువు నిరోదన విదానములో మనకు దేవునితోను,ఆయన సృష్టితోను గల సత్సంబంధమును తిరిగి కనుగొనగలము. అనేకములైన దక్షిణ ఇండియా సంఘములు, వాతావరణ మార్పులకు తట్టుకోలేని ప్రాంతాలలో ఉన్నాయి. కావున ఇట్టి మన అద్యక్ష మండల సంఘాలలో వాతావరణ మార్పుల వైవరీత్యాలను గూర్చి అప్రమత్తముగా ఉండవలెయుననెడి జాగృతిని చేపట్టవల్సి ఉన్నది. మరియు ప్రకృతి వైపరీత్యాల వలన క్షతగాత్రులను చూచి మన బైబిలు మరిమరి చదివి మన విశ్వాసమును మరొకసారి దృఢపర్చుకొనవల్సి ఉన్నది. వాతావరణ పరిరక్షణ చర్చియొక్క ప్రాథమిక బాధ్యత అని సంఘాలలో ఈ భావనను కలుగ జేయగలము. జీవనాభివృద్ధికి ముప్పు వాటిల్లే సమాజములకు మరియు సంఘాలకు ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నములో పాలు పొందుతారని ఆశించుదాము.

3.3 ఈ విషతుల్య వాయువు నిరోధక ఉద్యమము మన పరిశరాల పరిరక్షణను మెరుగు పర్చుటకు మన సంఘాలకు అనేక విధానాలను సూచించుచున్నది. ఈ విషతుల్య వాయువు నిరోధక ఉద్యమములో చేరి ఈ 40 దీక్షా దినాలలో నీవు కొంత మార్పుకు దోహదపడగలవు. తద్వారా నీవు కూడా మరి ఎక్కువగా మార్పు చెందగలవు! గత సంవత్సరములో మనము ఎంత పెట్రోలు కాల్చినామో ,జ్ఞప్తికి తెచ్చుకుందాము. తద్వారా ప్రకృతి పరిశరాలకు ఎట్లు గురి చేసినామో ఆలోచించుకొనవలసి యున్నది. ఈ లెంటు కాలములో అతి సాదారణ జీవనము గడుపుటకు, తేలికైన అహారము, తక్కువ ప్రయాణము మరియు ఇతరుల అవసరతలో సహకరించుతూ జీవించుటకుగాను సమర్పించుకుందాము. వ్యర్థపర్చకుండా వాడుకొనుట(రెడ్యూస్),వాటిని పునర్వినియోగించుట(రి యూస్) మరియు త్యజించుట(రిఫ్యూస్) అను వీటిని పాటించుట ద్వారా వనరులను వ్యర్థపర్చకుండా వాడుకునే విధానము నేర్చుకొవాలి. వృక్షాలు బొగ్గుపులుసు వాయువును సమర్థవంతముగా నిరోధించునవి కాబట్టి మొక్కలను నాటి వాటిని పోషించుము. వాటి కర్రలను మరియు ఆకులను భద్రపర్చుదాము. విద్యుత్తును మితముగా వాడి ఆదా చేయుట, రవాణా తగ్గించుట ద్వారా వెలువడే విషవ్యర్థాలను అరికట్టగలము. రాబోయే తరాలకు,వన్యమృగాలకు సరిపోవునట్లు దేవుడు ఉచితముగా ఇచ్చిన నీరును మితముగా వాడి భద్రపర్చుము. పర్యావరణ పరిరక్షణ న్యాయమును కాలదన్నగా, జీవనోపాధి కరువై మనుగడకొరకు పోరాడుచున్న వారి పోరాటములో చేయి కలుపుదాము.

**4.ముగింపు.**

వేధగ్రంధము మీకా 6:8 లో చెప్పబడినట్లు,'మనుష్యుడా ఏది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది. న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు,దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు'. రాబోయేతరాలకు కొరతలేని ఆర్థిక వ్యవస్థను నిర్మించవల్సి ఉన్నది. వాతావరణ పరిరక్షణ న్యాయము జేయుట అనునది, కేవలము రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల బాధ్యత మాత్రమే గాక దేశములో ఉన్న ప్రతి పౌరునిది అని గ్రహించవల్సి ఉన్నది. ప్రపంచ వాతావరణ సంక్షోభమును పరిరక్షంచుటలో క్రైస్తవులమైన మనము మరెక్కువ బాధ్యత వహించి, కలిసి ప్రార్థించి మరియు కలిసి పనిచేసి ప్రపంచము కొరకును,ప్రత్యేకముగా మన దేశము కొరకును కలసి ముందుకు సాగుదాము. మనము ఆశించిన మార్పును చూచుటకు దేవుడు మనలను పిలుచుచున్నాడు. దేవునికి అన్ని సాధ్యమే అని నమ్ముచు ఆయన సృష్టిలో మనము ఒక భాగమే అని,ఆయన సృష్టిని గౌరవిస్తూ, కాపాడుతూ ఈ ఆత్మీయ క్రమశిక్షణతో పాలిభాగస్థులము అవుదాము.

సి.యస్.ఐ సినాడు సచివాలయము నుండి ఫిబ్రవరి 8, 2017న మోడరేటరుగా వెలువడిన నా మొదటి తాకీదు.

Thomas K.Oommen.

<u>Telugu Translation By</u> : Rev.C.Ramulu Emmanuel.
Karimnagar Diocese.